త్వరలో రైతులకు శుభవార్త
## చెప్పనున్న రాష్ట్ర ప్రభుత్వం

జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్




# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 29 నవంబర్ 2024 | ■ 12 పేజీలు




## పల్లె పోరుకు..
# సర్కార్ దూకుడు

7లో



■ పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ కీలక నిర్ణయం
■ కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు
■ త్వరలో కొత్త కమిషన్..
■ 15 రోజుల ముందుగానే షెడ్యూల్ విడుదలకు అవకాశం

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పంచాయతీ ఎన్నికల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. జనవరి 14న పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐదుగురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ముగ్గురు ఎంపీటీసీలతో ఎంపీపీలున్న మండలాల్లో ఎంపీటీసీల సంఖ్యను ఐదుకు పెంచాలని నిర్ణయించింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంపీపీ సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది.. వచ్చే పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను కూడా ప్రభుత్వం ఎత్తివేయనుంది. ఈ మేరకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం బిల్లు పెట్టనుంది. కాగా.. పంచాయతీ ఎన్నికలు కొత్త సంవత్సరంలో జరగనున్నాయి. జనవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తోంది. దీనికి అవసరమైన కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిన తర్వాతే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తాజాగా చెప్పారు. దీనికి అనుగుణంగానే కులగణన కోసం ముందుగా కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతమున్న కమిషన్ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగిసింది. కొత్త కమిషన్ చైర్మన్, సభ్యులపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.



### విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

■ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే
■ ఆసిఫాబాద్‌లో అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

విద్యార్థులు భావిశాస్త్ర వేత్తలుగా ఎదగాలని కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సెయింట్‌మేరీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనాక్, వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్, ఎమ్మెల్యే, డీఈఓ ప్రారంభించారు.

### కేటీఆర్ దిలావర్‌పూర్‌కు వస్తే.. తేల్చుకుందాం

ఇథనాల్ పరిశ్రమ అనుమతి పాపం మీదే



## ఎమ్మెల్సీ అభ్యర్థి
# గెలుపే లక్ష్యంగా పనిచేస్తా

12



■ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం ■ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
■ హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవనంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి, డీసీసీ అధ్యక్షులతో కలసి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.



### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

■ ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు యోగా శిక్ష
■ వారంలో ఒక రోజు విద్యార్థులకు యోగా నేర్పించాలి
■ రిమ్స్‌లో యోగా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



## బెల్లంపల్లిలో మాజీ హోంగార్డు
# వినూత్న నిరసన

■ ఉద్యోగం ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసుకొని శాంతి దీక్ష
■ హోం గార్డులను ఆదుకోవాలి ■ సకినాల నారాయణ..

2లో





# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- కుళ్లిన, నిల్వ ఉంచిన కూరగాయలు వాడొద్దు
- 18 కేజీబీవీలకు ఇన్సునరేటర్ పరికరాల అందజేత
- విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షించాలి
- కేజీబీవీ ప్రత్యేక అధికారులతో సమావేశంలో నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్..

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

గురువారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో విద్యా శాఖ అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికా రులు, హెడ కుక్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కేజీబీవీ లలో చదివే ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ప్రభుత్వపు ఎస్ఓపి నిబంధనలను పాటిస్తూ ఆహారాన్ని వండాలన్నారు. మండలాల వారిగా కేజీబీవీ లలో ఉన్న విద్యార్థుల సంఖ్య, వారికి అందిస్తున్న భోజన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంటకు నాణ్యమైన కూరగాయలు, సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. కూరగాయల సరఫరాదారులు వసతిగృహాలకు నాణ్యమైన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లు, అరటి పండ్లు ఇతర సరుకులను సరఫరా చేయాలన్నారు. సరఫరా దారులు అందించిన వస్తువుల నాణ్యతను ప్రత్యేకాధికారులు పరిశీలించి, వస్తువుల నాణ్యత సరిగా లేనట్లయితే వాటిని తిరిగి వెనక్కి పంపించాలని తెలిపారు. కుళ్ళిన, నిల్వ ఉంచిన కూరగాయలు, చికెన్, మటన్, కోడిగుడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వంటకు ఉపయోగించరాదన్నారు. అన్ని సరుకులను పరిశుభ్రంగా, ఎప్పటికప్పుడు సంఫరా చేయాలని తెలిపారు. కూరగాయలను నేరుగా నేల మీద ఉంచకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వంటకు ముందు కూరగాయలను ఉప్పు నీటితో కడగాలని సూచించారు. పుచ్చులు, పురుగులు ఉన్న కూర గాయలను వంటకు ఉపయోగించరాదన్నారు. వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాలును ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలన్నారు. పంట గదిలో దోమలు, ఈగలు, పురుగులు, బొద్దింకలు, బల్లులు, ఇతర కీటకాలు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంట మనుషులు ఇప్పటికప్పుడు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వంటకు ముందు చేతులు, కాళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంట చేసే సమయంలో తప్పనిసరిగా హెడ్ క్యాప్, మాస్క్, అప్రాన్ ధరించాలన్నారు. వంట పాత్రలను డిష్ వాషర్లతో ఒకటికి రెండుసార్లు శుభ్రపరచాలన్నారు. వసతిగృహాల్లోని నీటి తొట్టెలను వెంట వెంటనే శుభ్రపరచాలని తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని మాత్రమే అందించాలన్నారు. బియ్యం, పప్పు దినుసులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. వంట సరుకులు వసతి గృహానికి రాగానే వస్తువుల గడువు తేదీ ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేసి ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు తీరిన వస్తువులను వంటకు ఉపయోగించరాదని తెలిపారు. విద్యార్థుల శారీరక దృఢత్వానికై అందిస్తున్న రాగి జావా నాణ్యవంతంగా ఉండాలన్నారు. మరుగుదొడ్లను, వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ప్రతి వసతి గృహంలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోని 18 కేజీబీవీలకు రెండేసి చొప్పున మొత్తం 36 ఇన్సునరేటర్ పరికరాలను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా విద్యాశాఖ అధికారులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, అధికారులు సలోమి కరుణ, పద్మ, వెంకటరమణ, లింబాద్రి, అన్ని కేజీబీవీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

### జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**



జర్నలిస్టు కుటుంబాలు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్దిదారులకు ప్రతి నెల రూ. మూడు వేల చొప్పున మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని పేర్కొన్నారు. ఈనెల 29లోగా డీపీఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

## కార్యాలయాలకు గదుల పరిశీలన

**బోథ్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

నూతనంగా సోనాల మండలం ఏర్పాటైన నేపథ్యంలో మండల కార్యాలయాల కోసం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ లోని గదులను గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అదనంగా ఉన్న గదులలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి ఉన్న అనుకూలతను పరిశీలించారు. త్వరలోనే ఉన్నతాధికారులు గదులను పరిశీలించి కార్యాలయాలు ఏర్పాటు అయ్యేలా వేగిరం చేస్తామని అన్నారు.




## గిరి వికాసం నిధులు విడుదల చేయండి



**బోథ్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గిరి వికాసం పథకం కింద మంజూరైన బోరు బావుల కు నిధులు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నక్ తిరుపతిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి కోరారు. హైదరాబాదులో గల సంక్షేమ భవన్లో చైర్మన్ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ పథకం వల్ల వందలాది మంది గిరిజనులు ఖరీఫ్, రబీ సీజన్‌లో రెండు పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు తొమ్మిది కోట్ల రూపాయల నిధులు పెండింగ్లో ఉన్నాయని వాటి మంజూరుకు చొరవ చూయించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, సీఎం దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని ట్రైకార్ చైర్మన్ తిరుపతి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కోటేశ్వర్, మడావి భీమ్ రావు, మేస్త్రం రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం విగ్రహం ఏర్పాటు చేసుకొని మాజీ హోంగార్డు శాంతి దీక్ష

**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో ఓ మాజీ హోంగార్డ్ తిరిగి ఉద్యోగం ఇవ్వాలంటూ సీఎం రేవంత్ రెడ్డి విగ్రహ ఏర్పాటు చేసుకొని శాంతి దీక్ష చేపట్టాడు. గురువారం పట్టణంలోని రడగంబాల బస్తి మున్సిపల్ ఆఫీస్ సమీపంలో తన నివాసం లో సకినాల నారాయణ శాంతి దీక్ష చేపట్టారు. హోంగార్డుల సమస్యలతో పాటు తనకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని సకినాల నారాయణ శాంతి దీక్షకు పూనుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హోంగార్డు వ్యవస్థను పర్మినెంట్ చేయాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అన్యాయంగా రిమూవల్ అయిన కోర్టు ద్వారా వచ్చిన వారిని విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ అయిన వారికి గుడ్ సర్వీస్ కింద రూ. పది లక్షలు 60 సంవత్సరాల వయ పరిమితిని 65 కి పెంచాలని ప్రభుత్వం స్కీమును ఇవ్వాలని డిమాండ్ చేశారు. హోంగార్డుల సమస్యలు పరిష్కారమయేంతవరకు శాంతి దీక్ష కొనసాగుతుందని స్పష్టం చేశారు. సత్యనారాయణ చేపట్టిన శాంతి దీక్ష సమాచారంతో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై మహేందర్ ఘటనస్థలికి వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



## కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

నేరడిగొండ మండలంలోని వడూరు గ్రామంలో నిర్వహించిన వైడూర్య పురం కబ్బడి పోటీలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి సరదాగా కబడ్డీ ఆడారు. క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి పోటీలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### ప్రతీ పాఠశాలలో విద్యార్థులకు యోగా

### రిమ్స్‌లో యోగా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

యోగాతో అనేక దీర్ఘకాలిక వ్యాధులు నయం అవడంతో పాటు ఆరోగ్యంగా ఉంటామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ఆయూష్ ఆధ్వర్యంలో రిమ్స్‌లో ఏర్పాటు చేసిన యోగ సెంటర్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకులు చేసిన ఆసానాలను తిలకించారు. వెల్నెస్ సెంటర్‌లో ప్రతి ఒక్కరికి యోగ నేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. భారతదేశం నుంచి పుట్టిన ప్రచీన యోగ నేడు ప్రపంచ దేశాల్లో వ్యాపించిందన్నారు. నేడు ప్రపంచ దేశాలు దాన్ని అనుసరిస్తు మనం మాత్రం దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. గర్భిణులు నిత్యం యోగ చేస్తే సాదరణ ప్రసవాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. ఆయూష్ లో 22 యోగ శిక్షకులున్నారని, వారికి 130 స్కూళ్లు ఉన్నాయని వాటిలో వారంలో ఒక రోజు విద్యార్థులకు యోగ నేర్పించాలని సూచించారు. గతంలో ఆయూష్ భవనంలో మౌళిక వసతుల కల్పనకు నిధులు వెచ్చించామన్నారు. భవిష్యత్తు ఎలాంటి అవసరాలున్న వాటిని పూర్తి చేసేల కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్, ఆయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ వాణి, ఆర్ఎంఓ డాక్టర్ తొడసం చందు, జిల్లా మలేరియ అధికారి శ్రీకాంత్, వైద్యులు సందీప్ పవర్, వెంకట్ రెడ్డి, సందీప్ జాదవ్, ఆయూష్ సిబ్బంది పాల్గొన్నారు.



## అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్ల స్వాధీనం

**ముథోల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ఏలాంటి అనుమతిపత్రాలు లేకుండా అక్రమ తరలిస్తున్న రెండు మొరం టిప్పర్లను గురువారం పట్టుకున్నట్టు ముథోల్ సీఐ మల్లేష్ తెలిపారు. సిఐకథనం ప్రకారం.. మండల కేంద్రమైన ముథోల్ వద్ద ఎలాంటి అనుమతి పత్రం లేకుండా అక్రమంగా తరలుతున్న మొరం టిప్పర్ ను పట్టుకొని ముథోల్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అలాగే బైంసా నుండి బాసర వైపు వెళుతున్న మరొక టిప్పర్ కూడా ఏలాంటి అనుమతి పత్రం లేకుండా తరలిస్తున్న దానిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. సంబంధితవాహనాలను, రెవెన్యూ అధికారులకు అప్పజెప్పనున్నట్లు పేర్కొన్నారు.





## ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్ఓ

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని హమీద్ పుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా సెక్టోరియల్ అధికారి జెనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని, పఠనా సామర్థ్యాలను మధ్యాహ్న భోజనం తదితరాలు పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని చోట్ల మధ్యాహ్న భోజనం వికటిస్తున్నందున, కూరగాయలు ఇతర వంట సామగ్రి శుభ్రపరచడం, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**జన్నారం, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంచిర్యాల జిల్లా డీఆర్డీఏ పీడీ కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఆర్ఎస్ఈ టిఐ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. ఈ జ్యూట్ బ్యాగుల తయారీలో దాదాపు 35 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పెంపొందించుకొనుటకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ ఆర్ఎస్ఈటిఐ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ గౌస్ జాబ్స్ జేడియం రామ్ చందర్, ఏపీఎం బుచ్చన్న మండల సమైక్య అధ్యక్షురాలు సప్న ట్రైనర్స్ ఆశన్న రమేష్ సతీష్ పాల్గొన్నారు.



# దయనీయంగా రైతాంగ పరిస్థితి

### విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్




**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగ పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ రైతు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పెట్టుబడులు, నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మద్దతు ధరలు దక్కక రైతు కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతాంగాన్ని ఆదుకునేలా స్వామినాథన్ కమిటీ సిఫారుసులకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు పంట నష్టపరిహారం, రైతు భరోసా, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే సంఘం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో నిర్వహించే సభలో దీనిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సభకు రైతు సంఘాల నాయకులు, రైతులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.



## కేసీఆర్, కేటీఆర్ దిష్టి బొమ్మల దహనం

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాపాలనపై మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోస్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను నిసరిస్తూ గురువారం పట్టణంలోని ప్రజాసేవ భవన్ ఆవరణలో కేటీఆర్ తో పాటు కేసీఆర్ ఫ్లెక్సీలను దహనం చేసి నిరసన తెలిపారు. ప్రజలు, రైతులకు సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఉరుకునేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హాయంలో రైతులు వ్యతిరేకించిన దిలవర్పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతించారని, నేడు రైతుల పక్షాన నిలబడి దానిన రద్దు చేశామని గిమ్మ సంతోష్ తెలిపారు. రైతులు, ప్రజల సంక్షేమమం సీఎం రేవంత్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలోనే రైతు భరోసా కూడా ఇస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలును ఓర్వలేక మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపనలు చేయడం మనుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీధర్, నగేష్, జాఫర్, శ్రావన్ నాయక్, శ్రీలేఖ, నిమ్మల భూమారెడ్డి, వసంత్, మునిగెల నర్సింగ్, రవి, మన్సుర్ పాల్గొన్నారు.

# 3 రోజులలో వరిధాన్యం నగదు రైతుల ఖాతాలలో జమ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 3 రోజులలోగా నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కొంత మంది రైతులు తమ ఖాతాలలో నగదు జమ కావడంతో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావుతో కలిసి జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరిధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నరకం ధాన్యాన్ని మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన తవుటం రాయమల్లుకు సంబంధించి 38.80 క్వింటాళ్ళ సన్నబియ్యంకు గాను 2 వేల 320 రూపాయల మద్దతు ధరతో 90 వేల 16 రూపాయలతో పాటు 500 రూపాయల బోనస్ సొమ్ము 19 వేల 400 రూపాయలు, ఆకటుకూరి కార్తీకెడ్డికి సంబంధించి 101. 20 క్వింటాళ్ళకు 2 లక్షల 34 వేల 784 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 50 వేల 600 రూపాయలు, మాయా శ్రీనివాస్కు సంబంధించి 44.80 క్వింటాళ్ళకు గాను 1 లక్షా 3 వేల 936 రూపాయలతో పాటు బోనస్ సొమ్ము 22 వేల 400 రూపాయలు, చందురాల జైపాల్రెడ్డికి సంబంధించి 83.20 క్వింటాళ్ళకు గాను 1లక్షా 93 వేల 24 రూపాయల మద్దతు ధరతో పాటు బోనస్ సొమ్ము 41 వేల 600 రూపాయలు జమ కావడం జరిగిందని తెలిపారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందలన్నారు. పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకళ, ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్ రమేష్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

# నెలాఖరు వరకు సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి







### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్ లో నిక్షిప్తం చేయడం జరుగుతోందని, ఈ నెలాఖరు వరకు ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను గురువారం సాయంత్రం కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. సమాచార గోప్యతను పాటించాలని, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్‌లో వేగవంతంగా నమోదు చేయిస్తున్నామని, అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఆన్లైన్లో వివరాల నమోదు జరుగుతోందని, ఈ నెలాఖరు డేటా ఎంట్రీని పూర్తి చేస్తామని తెలిపారు. తప్పిదాలకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణలో, ఎన్యూమరేటర్ల సమక్షంలో ఆపరేటర్లతో వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, ఎంపీడీవో గజానంద్, ఎన్యుమరెటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : జాన్సన్ నాయక్

**జన్నారం, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కామన్పల్లి గ్రామానికి చెందిన దుర్గయ్య, తపాలాపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య కుటుంబాలను ప్రభుత్వం టిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జీ జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం మృత కుటుంబాలను పరామర్శించారు. దుర్గయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్తో మృతి చెందారు. చంద్రయ్య తల్లి లచ్చవ్వ ఐదు రోజుల క్రితమే మృతి చెందింది. లచ్చవ్వ కర్మ రోజునే కుమారుడు చంద్రయ్య మృతి చెందడంతో తపాలాపూర్ గ్రామంలో విషాదఛాయలాల్ముకున్నాయి. ఆ పేద కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్ వైస్ సుతారి వినయ్ కుమార్ మున్వర్ అలీ ఖాన్ భరత్ కుమార్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, తపాలాపూర్మాజీ సర్పంచ్ నైనాల తిరుపతి మాజీ ఉపసర్పంచ్ రాజన్న పాల్గొన్నారు.





## విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచాల్సిన అవసరం ఉంది

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా..**

**బోథ్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మూఢనమ్మకాలను దూరం చేయాలంటే విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టేస్టును నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ బహుమతులు అందించారు. డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో రాష్ట్రస్థాయిలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఉశన్న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని, చిన్న రోగం వచ్చి సొంత వైద్యం చేసుకుంటు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. మూఢనమ్మకాలు దూరం చేయడంతో పాటు విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచేల జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పరీక్షల్లో గెలిచిన ఓడిన విద్యార్థుల్లో మాత్రం సైన్స్ పరిజ్ఞానం ఉండిపోతుందన్నారు. విద్యార్థులు కూడా మోబైల్స్ వదిలి చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తు ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మౌనిష్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఉమాకాంత్, రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి, సంతోష్, నాగరాజు, లింగారెడ్డి పాల్గొన్నారు.

# తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి

**కులగణన సర్వే డేటా ఎంట్రీని పరిశీలించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా**





**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా,ఉపాధి,కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్, విద్యార్థి కళాశాల, సంజయ్ గాంధీ పాల్ టెక్నిక్ కళాశాలలను కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ ప్రక్రియపై సంబంధిత ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సివిఎస్ రాజు, తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన జిల్లా బీజేపీ నేతలు



**కాగజ్‌నగర్,నవంబర్ 28(ప్రభాత సమాచారం)**
కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని అధికారిక నివాసంలో గురువారం బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు కలిశారు. ఈ సందర్భంగా వారి నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దినికి స్పందించిన కేంద్ర రవాణా శాఖ మంత్రి వర్యులు తగు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, పాయల్ శంకర్, రామారావు పటేల్ పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివస్

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగురామన్న**



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తితోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న పిలుపునిచ్చారు. ఈనెల 29న పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్షా దివస్‌ను పురస్కరించుకుని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా పద్నాలుగేళ్ళ క్రితం అప్పటి ఉద్యమ నాయకుడు, మాజీ సీఎం కెసిఆర్ దీక్షను ప్రారంభించిన రోజును పురస్కరించుకుని దీక్ష దివస్ ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దాదాపు రెండు వేల మంది పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొననున్న కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. మలిదశ ఉద్యమంలో కెసిఆర్ చేపట్టిన దీక్షకు ఎంతో ప్రాధాన్యత ఉందని, సమైఖ్య రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ ఆయన ఉద్యమానికి శంకారావం పూరించారని అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి మాజీ ఏంఎల్సి గంగాధర్ గౌడ్ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని, ఈ వేదిక ద్వార ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నించే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు రౌతు మనోహర్, ఇజ్జగిరి నారాయణ, రోకండ్ల రమేష్, సాజిదోద్దీన్, యూనిస్ అక్బానీ, నర్సింగ్ రావు, అడపా తిరుపతి,దాసరి రమేష్, రాజు, పరమేశ్వర్, బట్టు సతీష్, నవతె శ్రీనివాస్, దయానంద్, సురేందర్, ఖలిం, మహేష్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా విద్యాశాఖధికారిణి ప్రణీత**

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఇటీవల మధ్యాహ్న భోజనం అమలులో అక్కడక్కడ కొన్ని దుందృష్టకర సంఘటనలు జరుగుతున్నందున మధ్యాహ్న భోజన సరుకులను శుభ్రం పరచడంలో గాని వంట పాత్రలు, వంటగది పరిసరాలు శుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత సూచించారు. విద్యార్థులు భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గురువారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరిశీలించడంతో పాటు మధ్యాహ్నం అమలు విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్పీఎల్లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సెక్టోరల్ అధికారి నారాయణ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీహార్ గవర్నర్‌ను కలిసిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
న్యూఢిల్లీలో ఓ కార్యక్రమంలో బీహార్ గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ దంపతులు మరియు కేంద్ర మంత్రి శ్రీ సదీష్ దూబేని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యవర్గం



**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో రాబోయే రెండు సంవత్సరాలకుగాను ఎన్నికలు నిర్వహించబడ్డాయి. అసోసియేషన్ అధ్యక్షులుగా చిలువేరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఒజ్జల వెంకటేశ్వర్, కోశాధికారిగా బోనగిరి రమాకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రత్నం రావుజి, ఉపాధ్యక్షులుగా తోట నాగభూషణం, మైలారపు మురళీధర్, సంయుక్త కార్యదర్శిగా తూడూరు వెంకట రమణ, గోడిసెల సంతోష్ కుమార్ గౌడ్ ఎన్నికైనారు. వీరికి మరియు స్టేట్ కమిటీ ఉపాధ్యక్షులు రేడికుంట్ల శివకుమార్ ని మరియు జాయింట్ సెక్రటరీ గజ్జల సురేష్ ని ఈసీ మెంబర్ కొలిపాక వెంకటేశ్వర్ ని సెక్రటరీగా తూడూరు కిషోర్ కుమార్ ని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున సన్మానించడం జరిగింది.

## సిర్పూర్ పేపర్‌మిల్లులో.. ఎన్నికలు నిర్వహించాలి

**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులకు వెరిఫికేషన్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సిఐటియు రిం. 2510 ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని డీసీఎల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ హరికృష్ణకు గురువారం వినతిపత్రం సమర్పించారు. సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ సిఐటీయు జనరల్ సెక్రెటరీ కూశన. రాజన్న ఈ విషయాన్ని నూతనంగా వచ్చే డీసీఎల్‌ని ఫోన్‌లో సంప్రదించగా సిర్పూర్ పేపర్ మిల్లులో ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తూ కార్మిక సంఘాలకు లేఖలు రాశారు. ఇప్పటికీ మూడు నెలలు కావస్తున్నా గుర్తింపు ఎన్నికలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఎందుకు అనీ ప్రశ్నించగా,ఆమె వెంటనే స్పందించి సిర్పూర్ పేపర్ మిల్లులో ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు. సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం. శ్రీనివాస్ నాయకులు దుర్గం. దినకర్, ఆనంద్ కుమార్, రవి. రంజిత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.







# సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

**రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి - విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**బెజ్జూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కౌటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్దిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేటర్లు ప్రతి రోజు వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్, కౌటాల మండలం సాండ్‌గాం గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. కౌటాల మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు,నాణ్యమైన సామగ్రిని వినియోగించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి.. కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు మెనూప్రకారం మధ్యాహ్నభోజనం వడ్డించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జడ్పీఉన్నతపాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. నిత్యం మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పెట్టాలని ఆదేశించారు. లేదంటే చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. ఉపాధ్యాయులకు, వంటవారికి పలు సూచనలు చేశారు.



## ఇంటర్నేషల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు

**కాసిపేట, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.కాసిపేట మండలం నుండి అధ్యాపకుడు ప్రవీణ్ ఎంపికవడం జిల్లాకే గర్వకారణం అని రత్నం ప్రదీప్ అన్నారు.అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మోడల్ స్కూల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

**కౌటాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం మండలంలోని మొగడ్‌దగడ్ గిరిజనఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి చాలారోజులుగా పాఠశాలకు హాజరుకాని విద్యార్థులపై దృష్టి సారించాలన్నారు. అలుగడ్డలు బూజుపట్టి ఉండడం, ఉప్పు ప్యాకెట్లపై ఐఎస్ఐమార్క్ లేకపోవడాన్ని గమనించారు. ఉప్పు ప్యాకెట్లను తిరిగి పంపించాలని, కూరగాయలు తాజాగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పలు సమస్యను విద్యార్థులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రభుత్వఆసుపత్రిని తనిఖీచేశారు. రికార్డులను, మందుల నిలువలను పరిశీలించారు.

## బాలల చలన చిత్రాల ప్రదర్శన

**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని సినిమా థియేటర్లలో బాలల చలనచిత్రాల ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. హోంశాఖ, సినిగ్గో, చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ జిల్లాలోని సినిమా థియే టర్లలో బాలల చిత్రాలను ఉదయం 9నుంచి 11గంటల వరకు ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆగస్టు1,2024నుంచి సెప్టెంబరు 30, 2025 వరకు రాష్ట్రంలోని అన్ని సినిమాథియేటర్లలో ఉదయం 9నుంచి 11గంటలవరకు అనుమతించిన సమయాల్లో పాఠశాలలకు వెళ్లే బాలలకు ప్రదర్శిస్తారని తెలిపారు. ఒక్కో టికెట్‌ధర పట్టణప్రాంతాల విద్యార్థులకు రూ. 30, గ్రామీణప్రాంతాల విద్యార్థులకు రూ.25గా నిర్ణయించామన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు.

## ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉంది



**నస్పూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పిఐ) రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు. జిల్లా అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన నస్పూర్-శ్రీరాం పూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆర్‌పిఐ జిల్లా సదస్సు నిర్వహించారు. శివరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఇక్కడికి వలస వస్తుండడంతో స్థానిక కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులు, ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. ఆర్‌పిఐ ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె. అపర్ణ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, జిల్లా అధ్యక్షురాలు లలిత, ప్రధాన కార్యదర్శి మేడి స్వాతి, మండల అధ్యక్షురాలు తల్లండి కవితా బాయి, ఎగ్గిడి సుస్మిత, జాడి సునీత, పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చర్యలు

**నెన్నెల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ల నుంచి ఆన్‌లైన్ ద్వారా అధికారికంగా ఇసుక రవాణా చేయాలన్నారు. మండలంలోని కర్జీ ఇసుక రీచ్‌ను గురువారం కలెక్టర్ సందర్శించారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పత్రాలు, ఆన్ లైన్‌లో బుక్ చేసిన వివరాలను పరిశీలించారు. క్వారీ లో ఎంత లోతు వరకు ఇసుక తవ్వుతున్నారు.. రోజుకు ఎంత ఇసుక, ఎక్కడెక్కడికి తరలిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. గొల్లపల్లి, నెన్నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ కుమార్ దీపక్ తనిఖీ చేశారు. సన్నం, దొడ్డు రకాల ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం రూ. 500ల బోనస్ అందజేస్తోందన్నారు. సన్నరకం ధాన్యాన్ని గుర్తించి ఏఈవోలు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు.

## శైలజ కుటుంబానికి 40లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఫుడ్ పాయిజన్‌తో అకాల మరణం పొందిన విద్యార్థిని శైలజ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం, 40లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఓయు జెఏసి తెలంగాణ విద్యార్థి జెఏసి రాష్ట్ర నాయకులు, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెలంగాణ రాష్ట్రంలోని ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజులు క్రితం ఫుడ్ పాయిజన్ జరిగి అనేక మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వారిని వెంటనే స్థానిక ఆసుపత్రి తరలించడంతో వారిలోని



కొంతమంది విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వారిని హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారని,25రోజులపాటు చికిత్స పొందిన శైలజ అనే విద్యార్థి మరణించడం చాలా బాధాకరమైన దుర్ఘటన అని అన్నారు.విద్యార్థి మృతి కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇంకా విద్యాశాఖ మంత్రి లేకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలు,కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన అన్నారు.అంతేకాకుండా ఎన్నో పేద,మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే గురుకులాలు, కస్తూరిబా, సంక్షేమ వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిరంతరం ఫుడ్ పాయిజన్లు,ఏదో ఒక్క సంఘటన జరుగుతున్నాయని, ఉన్నతాధికారులు ఆయా పాఠశాలలు కళాశాలలను సందర్శించకపోవడం వల్లే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. శైలజ మృతికి కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎరుపెక్కిన ఎదులాపురం

## ఘనంగా సీఐటీయూ కార్యాలయ ప్రారంభోత్సవం




**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** భారత రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం బుల్డోజర్ న్ను ప్రయోగిస్తోందని.. పలుమార్లు సవరణలు చేస్తూ దళితులు, గిరిజనుల హక్కులను కాలరాస్తోందని రాజ్యసభ మాజీ సభ్యురాలు బృందాకారత్ మండిపడ్డారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమె నూతనంగా నిర్మించిన బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం (సీఐటీయూ జిల్లా కార్యాలయం)ను ప్రారంభించారు. అనంతరం ఆర్అండ్ అతిథి గృహం వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కార్మికులను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఆర్ఎస్ఎస్ విధానాలతో బీజేపీ ముందుకు సాగుతోందని.. ప్రతి ప్రసంగంలో మైనార్టీలను లక్ష్యంగా చేసుకుంటోందని ధ్వజమెత్తారు. బ్రిటీషు వారు ఏ విధంగానైతే విభజించి పాలించే సూత్రాన్ని బ్రిటీషు వారు ఏ విధంగానైతే విభజించి పాలించే సూత్రాన్ని పాటించారో అదే సూత్రాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేండ్ల నుంచి అనుసరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగం గురించి గొప్పలు చెప్పిన ప్రధాని మోదీ.. దానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగంలో నిమ్నజాతులకు హక్కులు కల్పించిందని.. కానీ వీటిని వ్యతిరేకిస్తూ మనుస్మృతిని అమలు చేసేందుకు పూనుకుంటోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం 5వ షెడ్యూల్ను తొలగించి దేశంలోని అటవీ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు.

పార్లమెంటులో పోరాటం కారణంగా అటవీ హక్కు చట్టాన్ని సాధించామని.. కానీ ప్రభుత్వం పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనులపై కేసులు నమోదు చేస్తోందని మండిపడ్డారు. ఇక్కడ బీజేపీ ఎంపీ ఉన్నప్పటికీ పార్లమెంటులో చేసిన ఆదివాసీ వ్యతిరేకచట్టాలకు అనుకూలంగా చేతులెత్తారని విమర్శించారు. ఆదివాసులు కార్మికులు, కర్షకులు కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం సాగించాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు. కేంద్రం ధనికులకు రుణాలు మాఫీ చేయడంతో పాటు పన్నులను కూడా రద్దు చేశారని..కానీ పేదల సంక్షేమాన్ని మాత్రం విస్మరిస్తోందని అగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు కనీస వేతనం, సమాన హక్కుల కోసం పోరాడుతున్నా పెడచెవిన పెడుతోందని మండిపడ్డారు. కార్మికుల పోరాట ఫలితంగా సాధించిన చట్టాలను కేంద్రం నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తోందని ధ్వజమెత్తారు. కార్మికులు ఉద్యోగ క్రమబద్ధీకరణ కోసం పోరాడాలని.. అందరూ ఏకతాటిపై వచ్చి పోరాడితే ఏదైనా సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన మన్యం వీరుడు కుమురంభీం పోరాటం.. రాంజీగోండ్ చేసిన త్యాగాలను ఆమె స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి బి.చంద్రకుమార్, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, మాజీ ఎంపీ మిడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి, టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శి కిరణ్, కోశాధికారి కె.సునీత పాల్గొన్నారు.

## రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

### కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రిని కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** రామగుండం ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ద్వారా ఈ పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందినీ ఏర్పాటుకు చొరవ చూపాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయు డును పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి కృష్ణ కోరారు. రామగుండం ఏరియాలో కొత్తగా ఇండస్ట్రీస్ రావడానికి అవకాశం ఉందినీ తద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటికే రామగుండంలో ఎన్టీపీసీ, బసంత్ నగర్, కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ, ఆర్ఎఫ్సి ఎల్, గోదావరిఖనిలో సింగరేణి కోల్ మైన్స్ తొంపాటు అనేక సహజ,మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటుతో వీటికి సంబంధించిన కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయనీ ఎంపీ వివరించారు. రామగుండంలో ఉత్తర దక్షిణ రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది ప్రజలు స్థిరపడ్డారు. వ్యాపార, వాణిజ్యం ఉన్నత చదువుల కోసం రవాణా వ్యవస్థను కోరుకుంటున్నారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

## రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

**సిర్పూర్ (యు), నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** సిర్పూర్ (యు) మండలంలోని మహాగం సమీపంలో గురువారం మధ్యాహ్నం ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అతివేగంగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన మరప లింగు (35) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో వారికి చికిత్స నిమిత్తం 108 ద్వారా ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

## దేశవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేయాలి



**రామకృష్ణాపూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** దేశవ్యాప్తంగా దళితులను ఆర్థికంగా, రాజకీయ, సామజిక, కుల వివక్షత, కుల నిర్మూలన కోసం ఎస్సీ సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేయాలని డిహెచ్‌పిఎస్ నాయకులు దేవి పోచన్న, నక్క వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డిహెచ్‌పిఎస్ రెండవ జాతీయ మహాసభ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయ ఉపాధి పథకాలు అమలు చేయాలని, దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించుటకు, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి 2025 జనవరి 5,6,7 తేదీల్లో మోక్ష గుండం విశ్వేశ్వరయ్య భవన్, హైదరాబాదులో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడిఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ సభలకు జిల్లా నుండి దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి రవి,జిల్లా నాయకులు మిట్టపల్లి పౌలు, మామిడి గోపి సిరికొండ రాయమల్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్యకార్యకర్తల సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** ప్రజల అరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేకదృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్ట రేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్‌తివారితో కలిసి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్యకార్యకర్తలతో సమీక్షాసమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చే ప్రజల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేకదృష్టి సారించాలని, సమయపాలన పాటించాలని తెలిపారు. తమపరిధిలోని గర్భిణుల వివరాలు, నిర్వహించాల్సిన పరీక్షలు, అవసరమైన మందులు, పోషకాహారం అందించాలని, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బాలింతలకు సకాలంలో వైద్యం అందించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్యసిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. జిల్లాలో క్షయ, కుష్టు, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాదులు విస్తరించకుండా నిరోధిం చేందుకు వైద్యాధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలవారీగా వైద్యసిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని సమీక్షలు నిర్వహించుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతు పండుగను విజయవంతం చేయాలి




**సారంగాపూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** 30న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు పండుగ, రైతు భారీ బహిరంగ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది అన్నారు. గురువారం మార్కెట్ కార్యాలయంలో రైతు పండుగ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గడిచిన ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందన్నారు. రైతురుణ మాఫీతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 20వేల మంది నుంచి 30వేల మంది రైతులకు లబ్దిపొందారన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి మండలం బూదకుర్ద్ గ్రామ పంచాయతీలో ప్రజా ప్రతినిధులు అధికారులు పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారంభూమి పూజ చేయడం జరిగింది. ఇంద్రానగర్ మైదానంలో 5లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ భూమి పూజ కార్యక్రమం మోతుగూడెం ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ 5 లక్షల రూపాయలతో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కారుకూరి రామచందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మహేందర్, రవి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంబడి రాణి సురేష్, మండల వైస్ ఎంపీపీ వెంబడి సత్తయ్య, బరిగల రఘు, మాజీ సర్పంచ్ మోకానపల్లి బాలకృష్ణ పురం శెట్టి రాజేశం మీస రమేష్ చిందం మల్లేష్ మాజీ ఉపసర్పంచులువెంబడి రమఅర్జయ్య మాజీ ఉపసర్పంచులు రాదండి రమేష్ బోడకుంట రాజేశం మోకానపల్లి యశోద మోకనపల్లి మల్లేష్ సల్ల సంతోష్ ముత్తె మురళి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పోరుకు దూకుడు పెంచిన సర్కార్

■ పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం ■ కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు ■ త్వరలో కొత్త కమిషన్ ■ 15 రోజుల ముందుగా షెడ్యూల్

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
పంచాయితీ ఎన్నికల కోసం రేవంత్ ప్రభుత్వం తుది కసరత్తు చేస్తుంది. జనవరి 14న పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. మూడు ఫేజుల్లో పంచాయతీ ఎన్నికలు జరిగనున్నాయి. ఈ మేరకు పంచాయితీ రాజ్ శాఖ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మినిమం ఐదుగురు ఎంపీటీసీలతో ఒక ఎంపీపీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ముగ్గురు ఎంపీటీసీలతో ఎంపీపీలున్న మండలాల్లో ఎంపీటీసీల సంఖ్యను ఐదుకు పెంచాలని నిర్ణయించింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంపీపీ సవరణ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. వచ్చే పంచాయితీ ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను ప్రభుత్వం ఎత్తివేయనుంది. ఆ మేరకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం బిల్లు పెట్టనుంది.

**కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు..**
కాగా.. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు కొత్త సంవత్సరంలో జరగనున్నాయి. జనవరిలో ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీనికి అవసరమైన అన్ని రకాల కసరత్తు జరుగుతోంది. రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసిన తర్వాతే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తాజాగా చెప్పారు. దీనికి అనుగుణంగానే కుల గణన కోసం ముందుగా కొత్త బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతమున్న కమిషన్ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగిసింది. కొత్త కమిషన్ చైర్మన్, సభ్యులపై సీఎం రేవంత్ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది.

**త్వరలో కొత్త కమిషన్..**
త్వరలో కొత్త కమిషన్‌ను ప్రకటిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల మీడియాతో చెప్పారు. దీంతో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడనే చర్చ రాజకీయ వర్గాల్లో ఊపందుకుంది. కాగా బీసీ కమిషన్ ఏర్పాటైన వెంటనే యుద్ధ ప్రాతిపదిక కుల గణన చేపడుతుంది. కుల గణనకు అవసరమైన విధివిధానాలు, నమూనాలు, పద్ధతులు, సర్వే ప్రశ్నలపై ప్రభుత్వం ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిసింది. ఆయా రాష్ట్రాల్లో చేపట్టిన కుల గణనపై సమాచారాన్ని కూడా తెప్పించుకున్నారు. బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో చేపట్టిన కుల గణనపై అధ్యయనం చేశారు. కుల గణనకు అవసరమైన నిధుల్ని సమకూర్చాలని ఆర్థిక శాఖకు సమాచారాన్ని చేరవేసినట్లు తెలిసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధుల కేటాయింపునకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే తన పనిలో తానుంది. వార్డుల వారిగా ఓటర్ల వివరాలు తెప్పించే పని మొదలుపెట్టింది. గురువారం జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తగు సూచనలిచ్చారు.

**కుల గణనకు ఎంత కాలం?**
కుల గణనకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో చేపట్టిన ప్రక్రియను పరిశీలిస్తే.. తెలంగాణలో రెండు నుంచి ఆరు నెలల సమయంలో కుల గణన పూర్తి చేయవచ్చు. అయితే యుద్ధప్రాతిపదికన చేపడితే రెండు నెలల్లో పూర్తి చేయవచ్చుననే ప్రతిపాదనకు ప్రభుత్వం ఓకే చెప్పినట్లు తెలిసింది. అయితే ఈ కసరత్తునంతా బీసీ కమిషన్ ఆధ్వర్యంలో జరగాలి. అప్పుడే దానికి చట్టబద్ధత ఉంటుంది. కొత్తగా కమిషన్ ఏర్పాటు అయిన వెంటనే గణన చేపడితే ప్రక్రియ రెండు నెలల్లోపు పూర్తవుతుంది. వచ్చిన డేటాను క్షేత్రస్థాయి పరిశీలన చేసి, దాన్ని విశ్లేషించే కసరత్తు కమిషన్ చేయాల్సి ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత రిజర్వేషన్ల శాతంపై కమిషన్ ఒక నిర్ణయానికి వస్తుంది. ఈ లెక్కన సెప్టెంబరులో కమిషన్ ఏర్పాటయితే కుల గణనకు నవంబరు వరకు సమయం తీసుకునే అవకాశం ఉంది. తర్వాత ఒకటి రెండు నెలల్లో వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి రిజర్వేషన్లపై తుది అంచనాకు రావొచ్చు.

**15 రోజుల ముందుగా షెడ్యూల్..**
డిసెంబరు, జనవరి మొదటి వారంలో ఇదంతా పూర్తయ్యే అవకాశం ఉందని ప్రభుత్వాధికారి ఒకరు చెప్పారు. ఎన్నికలకు 15 రోజుల ముందుగా షెడ్యూల్ వెలువడుతుంది. ఈ లెక్కన జనవరి నెల చివరి వరకు రాష్ట్రంలోని 12, 769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ముగిసే అవకాశాలున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక రాష్ట్రంలో పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఒకటి రెండు నెలల్లో ఈ ప్రక్రియ ను పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తే.. కాంగ్రెసకు ప్రజల నుంచి సానుకూలత ఉంటుందని, ఆ దిశగా ముందుకెళ్లాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 38 మంది లబ్ధిదారులకు 16 లక్షల 70 వేల చెక్కులను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. నిర్మల్ పట్టణం తో పాటు లక్ష్మణ్ చందా, సోన్, మామడ, దిలావర్పూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఈ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలతో ఆర్థిక భారం మోయలేని అనారోగ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే సరియైన చికిత్స కోసం ఈ నిధులు మంజూరు చేయబడతాయని అన్నారు. మంజూరైన ఈ నిధులను తమ తమ చికిత్స కోసం వినియోగించుకొని మంచి ఆరోగ్యాన్ని పొందాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, లక్ష్మణ్ చందా మండల పార్టీ అధ్యక్షుడు వద్నాల రాజేశ్వర్, సోన్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి, దేవరకోట చైర్మన్ కొండ శ్రీనివాస్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ
# అందరి ధ్యేయం కావాలి

సుప్రీంకోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్



**జన్నారం, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగ పరిరక్షణ అందరి ధ్యేయం కావాలని, సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఆర్టియు భవన్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకుడు గవ్వల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ రక్షణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం రాజ్యాంగాన్ని రాయడానికి పడిన కష్టాలు ఎస్సి ఎస్టీ బిసిలతో పాటు మహిళలకు కావాల్సిన చట్టాలు రాజీ లేకుండ రాయబడినవనీ, కొన్నిటిని తొలగించాలన్న తొలగించడం జరగదు అని కరాఖండిగా చెప్పిన నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు,విధులు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తోపాటు, ఎస్సి ఎస్టీ అడ్వకేట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నాయకులు జక్కుల సురేష్ సీపీఎం మండల కార్యదర్శి కనికరం అశోక్ నేతకాని మహార్ కుల సంఘం మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రాష్ట్ర నాయకులు దుర్గం అమృత రావు హెచ్ ఎం శివరాజం హిందీ పండిత్ రాథోడ్ పిరాజీ లెక్చరర్లు కరుణాకర్, దేవేందర్ పాల్గొన్నారు.

# జిల్లా ప్రగతికి తోడ్పాటునందించాలి : కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా ప్రగతికి గజిటెడ్ అధికారులు అందరూ తోడ్పాటును అందించాలని కలెక్టర్ రాజర్షి షా కోరారు. బుధవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం నేతలు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివ కుమార్, డాక్టర్ రామారావు రాథోడ్ నేతృత్వంలో కలెక్టర్‌ను ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి గెజిటెడ్ అధికారుల సహకారం ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు, రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. టీజీవోల భవనానికి స్థలం కేటాయించాలని, ఎన్నికలకు సంబంధించి పెండింగ్ రెమ్యూనరేషన్ విడుదల చేయాలని కలెక్టర్ ను నేతలు కోరారు. గజిటెడ్ అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని కలెక్టర్ హామీనిఇచ్చారు. అనంతరం సంఘ సభ్యులను అధ్యక్షులు శివకుమార్ కలెక్టర్ కి పరిచయం చేశారు.అదనపు కలెక్టర్ శ్యామల దేవి ని సైతం టీజీవో నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు కే శివ కుమార్, కార్యదర్శి రామారావు, అసోసియేట్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజేషుడు, వామన్ రావు,అరుణ, సంయుక్త కార్యదర్శి అనిల్, ప్రచార కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యాలయ కార్యదర్శి ధర్మేందర్, సాంస్కృతిక కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, క్రీడల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు భగత్ రమేష్, సరోజ పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి : రాజా రమేష్

**చెన్నూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా 2009 నవంబర్ 29 న పోరాటం చేసిన పోరాటాన్ని, ఉద్యమస్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా దీక్ష దివాస్ కార్యక్రమం చేపడుతున్నామని దానిని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లో చేపట్టే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రము కోసం కెసిఆర్ చేసిన పోరాటం అప్పటి ఆంధ్ర పాలకుల్లో గుబులు పుట్టించాయని, ఇప్పటి సీఎం ఓటుకు నోటు దొంగ ప్రజలను మభ్యపెడుతూ గ్యారెంటీలా పేరుతో మోసం చేస్తున్నాడని అన్నారు. ప్రజలు గుర్తుంచుకోవాలని, వారికీ సరైన బుద్ధి చెప్పాలని సూచించారు. కసిఆర్ 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అన్నీ విధాలా అభివృద్ధి చేసినా ప్రజలు ఎందుకో కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయారన్నారు. కాంగ్రెస్ అనాలోచితం వాళ్ళ సుమారు రాష్ట్రంలో 40 మంది విద్యార్థుల వరకు మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నావాజోద్దీన్, నాయకులు కృష్ణ, సుధాకర్, ఆరిఫ్, మహేందర్, నాయబ్ పాల్గొన్నారు.





## బెజ్జూర్ ఎస్సైని సన్మానించిన ఆదివాసీ నాయకులు

**బెజ్జూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కొట్టే.ప్రవీణ్ కుమార్‌ను గురువారం మండల ఆదివాసీ సంఘాల నాయకులు శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బెజ్జూర్ మండల ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరకులు పంపిణీ



**ఇంద్రవెల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామవాసి సూర వెంకట్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు దుర్వ సంతోష్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ కుటుంబ సభ్యులకు హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ స్మారక గ్రంథాలయం సభ్యులు రాజు, నాని గౌడ్ ఉన్నారు.

## రైతులకు సౌకర్యాలు కల్పించాలి

**సిర్పూర్(టి), నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్(టి): ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్నివసతులు కల్పించాలని అదనపుకలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. గురువారం మండ లంలోని లోన వెల్లి గ్రామంలో ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సన్నరకానికి క్వింటాలుకు రూ.2320తో పాటు రూ.500బోనస్ ఉంటుందన్నారు. రైతుల పట్టా పాసు పుస్తకం, బ్యాంకు అకౌంట్, ఆధార్‌కార్డు వివరాలు నమోదు చేయాలన్నారు. ఆయనవెంట డీఆర్డీవి ఏపీడీ రామకృష్ణ, ఏపీఎం దుర్గయ్య, సిబ్బంది ఉన్నారు.

## నేటి దీక్షా దివస్‌ను.. విజయవంతం చేయండి

**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న దీక్షా దివాస్ సంబరాలకు సిర్పూర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై విజయంతం చేయాలని బిఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావు పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నివాళులర్పించిన అనంతరం భారీగా బైక్ ర్యాలీ ద్వారా జిల్లా కేంద్రానికి తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మండల, యూత్ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

# రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. రెండో ఏఎన్ఎంల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం డిఎంహెచ్ఓ సీతారాంకు వినతి పత్రం అందజేశారు. భోగే ఉపేందర్ మాట్లాడుతూ రెండో ఏఎన్ఎంల నోటిఫి కేషన్‌లో అదనంగా 5 వేల పోస్టులను పెంచి, డిసెంబర్ 2 నుండి 28 వరకు ప్రిపరేషన్ హాలిడేస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో ఏఎన్ఎంలు గత 20 సంవత్సరాల నుండి చాలి చాలని వేతనాల తీసుకుంటూ, కుటుంబ పోషణ కష్టం అయినప్పటికీ, పేద, బడుగు బలహీన వర్గాలకు వైద్యం అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని, కరోన సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రెడ్ జోన్ లకు వెళ్లి విధులు నిర్వర్తించారని గుర్తు చేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ రెండో ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంతోషి, ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, రెండో ఏఎన్ఎంలు రజని, సునీత, భాగ్య,బుజ్జి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# దేశరక్షణలో భాగస్వాములయ్యే వారికి ఎన్సీసీ వేదిక

**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
దేశ రక్షణలో భాగస్వాములు కావాలనుకునే విద్యార్థులకు ఎన్సీసీ వేదిక అని కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ వికాస్ శర్మ అన్నారు. గురువారం డీటీసీలో ఎన్సీసీ 2వ వార్షిక శిక్షణ శిబిరం ప్రారంభించి శిక్షణ తీరును కెడెట్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ వికాస్ శర్మ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పది రోజుల పాటు 2వ వార్షిక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 27న తొలి రోజు సర్టిఫికేట్స్ వేరిఫికేషన్ చేశామని తెలిపారు. రెండవ రోజు గురువారం శిక్షణ తీరు గురించి తెలియజేశామన్నారు. పది రోజుల పాటు మిలటరీ శిక్షణను కెడెట్లకు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ జగ్రామ్, లెఫ్టినెంట్ ఐలయ్య, ప్రశాంత్, వివిధ స్కూళ్లకు చెందిన ఎన్సీసీ కెడెట్లు, సీనియర్ జేసీఓ భగీరత్, శిక్షణ జేసీఓ బ్రిజేష్ పాల్గొన్నారు.




## ముథోల్‌లో ఆస్పత్రి నిర్మాణ.. పనులను చెప్పట్టాలి

### ఆరోగ్య మంత్రికి విన్నవించిన మాజీ ఎమ్మెల్యే..



**ముథోల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చెప్పట్టాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను కలిసి విన్నవించారు.ముథోల్‌లో ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి పనులు త్వరితగతిలో చేయాలని ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనికి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు విఠల్ రెడ్డి తెలిపారు.

## జ్యోతిబాపూలే వర్ధంతి..

**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే వర్ధంతి వేడుకలను మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిటిసి నాగేందర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఎంపీలు, ఎమ్మెల్యేల భేటీ



**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
న్యూఢిల్లీలో బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలను కిషన్ రెడ్డి అధికారిక నివాసంలో సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో చేపట్టాల్సిన పలు ఆందోళన కార్యక్రమాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించడం జరిగింది. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ఇంచార్జి శ్రీ సునీల్ బన్సల్, అధ్యక్షులు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, ఎంపీలు ఈటెల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడం నగేష్, ఎమ్మెల్యేలు హరీష్ బాబు, రాజాసింగ్, వెంకటరమణ రెడ్డి, పాయల్‌శంకర్, రామారావు పటేల్, రాకేష్ రెడ్డి, ఏవిఎన్ రెడ్డి పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ మహాసభను విజయవంతం చేయాలి

**బెజ్జూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని గురువారం ఆదివాసీ భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జనరల్ సెక్రటరీ ఆత్రం బక్కయ్య మాట్లాడుతూ ఈనెల 30న ఖమ్మంలోని కొత్తగూడెంలో జరగబోయే ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఖమ్మంలోని జరిగే తుడుం దెబ్బ మహాసభ కార్యక్రమానికి రాష్ట్రంలోని తుడుం దెబ్బ అనుబంధ సంఘాలు, ఆదివాసీ విద్యార్థులు, ఆదివాసి మహిళలు, ఆదివాసి నిరుద్యోగ యువకులు, ఆదివాసి రైతులు, ఆదివాసి యువజన సంఘాలు అందరుకు కూడా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గౌరవ అధ్యక్షులు సిడం సక్కరం, ఆదివాసీ మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, ఆదివాసీ సలహా దారులు ఏనుక శంకర్, నైతం సత్తయ్య, మండల సర్ మెడి కొడప శంకర్, ఆదివాసీ కొలవార్ సాంస్కృతిక అధ్యక్షులు మేకల శ్రీను, కొలవార్ జిల్లా యువజన అధ్యక్షులు మెడి సతీష్, ఆదివాసీ నాయకులు పెద్దల శంకర్, తొర్రెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# వీరమల్లు ముగింపు.. 200 మందిపై భారీ సీన్స్!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా పిరియాడిక్ చిత్రం హరిహర వీరమల్లు తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతుంది. స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. భారీ కాన్వాస్ పై చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ తుది దశకు చేరుకుంది. కొన్ని నెలలుగా తాడేపల్లికి సమీపంలో ప్రత్యేకమైన సెట్లు వేసి చిత్రీకరిస్తున్నారు. ఇటీవలే హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఇందులో పవన్ కళ్యాణ్‌తో పాటు 400 - 500 మందిపై ఈ యాక్షన్ సన్నివేశాలు షూట్ చేసారు. సినిమాలో ఈ వార్ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ని నిర్మాతలు అందించారు. సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ వారాంతంలో విజయవాడలో ఆఖరి షెడ్యూల్ ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో అత్యంత కీలకమైన భారీ సన్నివేశాలను చిత్రీకరిస్తాం. ఈ సన్నివేశాల చిత్రీకరణలో పవన్ కళ్యాణ్ తో పాటు, 200 మంది ఆర్టిస్టులు పాల్గొంటారు. ఈ షెడ్యూల్ తో చిత్రీకరణ మొత్తం పూర్తి అవుతుంది అని తెలిపారు. యానిమల్ ఫేమ్ బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్నాడు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుంది. ఇంకా అనుపమ్ ఖేర్, నాజర్, రఘుబాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా ఫస్ట్ క్లాస్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. కీరవాణి సంగీతం అందిస్తుండగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రాఫర్ బాధ్యతలు తీసుకున్నారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ఈ సినిమాకి వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ పనిచేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. మొదటి భాగం రిలీజ్ ని 2025 మార్చి 28న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# సంయుక్త.. చీరలో అందాల సౌందర్యం!



ఇటీవల కాలంలో సౌత్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక మైన స్థానాన్ని సంపాదించుకున్న మలయాళీ భామ సంయుక్త మీనన్ మరోసారి సోషల్ మీడియా వేదికగా తన అందాలతో అందరిని ఆకట్టుకుంది. లేత పచ్చని చీరలో, సున్నితమైన మేకప్‌తో, సింప్లిసిటీని హైలైట్ చేస్తూ ఆమె తాజా ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో ఆమె ధరించిన జువెలరీ, నాజూకైన చిరునవ్వు, అందంతో చిలుకలా కనిపిస్తుండటం విశేషం. సంయుక్త ఈ ఫోటోలలో దైవ సన్నిధిలో ప్రశాంతమైన అనుభూతిని పంచుకుంటూ, తన స్టైల్ ద్వారా వర్ణనాతీతమైన సౌందర్యాన్ని హైలెట్ చేసింది. ఒక ఫోటోలో ఆలయ నేపథ్యంలో నిలబడిన దృశ్యం, ఆమె మనసుకు హాయిని కలిగించే ఆధ్యాత్మిక వైభవాన్ని చూపిస్తుంది. "ఈ రోజు అందాన్ని ఆస్వాదిస్తూ ధన్యత్వాన్ని చవిచూస్తున్నా" అని ఆమె పేర్కొంటూ తన ఫాలోవర్స్‌తో ఈ అద్భుత క్షణాలను పంచుకుంది. సంయుక్త మీనన్ తన కెరీర్‌ను మలయాళ సినిమాలతో ప్రారంభించింది. 'పాప్‌కార్న్' చిత్రంతో హీరోయినగా తెరంగేట్రం చేసిన ఈ ముద్దుగుమ్మ, మలయాళంలో వరుస విజయాలతో అక్కడి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. 'భీమ్లా నాయక్' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంయుక్త ఆ సినిమాలో తన నటనతో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ఆ తర్వాత 'బింబిసార' చిత్రంలో సక్సెస్ అందుకున్న ఆమె, 'విరూపాక్ష'తో తన కెరీర్‌లో మరో గొప్ప సినిమా అందుకుంది. తెలుగులో ప్రస్తుతం నిఖిల్ హీరోగా రూపొందుతున్న 'స్వయంభు' సినిమాతో పాటు, శర్వానంద్‌తో ఒక రొమాంటిక్ లవ్ స్టోరీలో నటిస్తోంది, అలాగే బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కొత్త చిత్రం చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అమ్మడు ప్రస్తుతం పవర్ఫుల్ లైన్‌అప్‌ను కలిగి ఉంది. అలాగే, ఆమె బాలీవుడ్‌లో 'మహారాగ్ని', మలయాళంలో మోహన్‌లాల్ తో కూడా సినిమా చేస్తోంది. మరి త్వరలో రాబోయే ఈ సినిమాలతో అమ్మడు ఏ స్థాయిల్ప క్రేజ్ అందుకుంటుందో చూడాలి.

### రాబిన్ హుడ్ : ఐటమ్ సాంగ్లో

# రొమాంటిక్ బ్యూటీ..



టాలీవుడ్ యువ నటుడు నితిన్ ప్రస్తుతం రాబిన్ హుడ్ అనే సినిమాలో హీరోగా నటిస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో శ్రీ లీల హీరోయిన్గా నటిస్తుండగా... వెంకీ కుడుమల ఈ మూవీ కి దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలో నితిన్, వెంకి కుడుముల కాంబోలో భీష్మ అనే మూవీ వచ్చింది. ఈ మూవీ మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత నితిన్ నటించిన ఏ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద స్థాయి విజయాన్ని అందుకోలేదు. ఇక ఇప్పటికే వీరి కాంబోలో భీష్మ మూవీ రూపొంది మంచి విజయాన్ని సాధించి ఉండడంతో రాబిన్ హుడ్ మూవీ పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇకపోతే ఈ సినిమాకు జీ వీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తూ ఉండగా .. మైత్రి సంస్థ వారు ఈ మూవీ ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 25 వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడడంతో నిన్న ఈ సినిమా బృందం పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఈ సినిమా దర్శకుడు అయినటువంటి వెంకీ కుడుముల ఈ మూవీ లోని స్పెషల్ సాంగ్ కి సంబంధించిన కొన్ని ఇంట్రెస్టింగ్ వివరాలను తెలియజేశాడు. ఈయన ఈ మూవీలోని స్పెషల్ సాంగ్ గురించి మాట్లాడుతూ ... కేతిక శర్మ ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ సాంగ్ మొత్తం స్పెషల్ సాంగ్ మాదిరిగా ఉండదు. ఇందులో సగ భాగం స్పెషల్ సాంగ్ ఉంటే మరో సగ భాగం హీరో, హీరోయిన్స్ డాన్స్ ఉంటుంది. యూనిట్ అంతా కలిసి డిస్కస్ చేసుకొని ఆ సాంగ్ ను ఎప్పుడు విడుదల చేయబోతున్నాం అనే దాన్ని ప్రకటిస్తాం అని వెంకీ చెప్పుకొచ్చాడు. ఇకపోతే కేతికా శర్మ "రొమాంటిక్" అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమయ్యింది. ఈ మూవీ తర్వాత ఈమె చాలా సినిమాలలో నటించిన ఈమెకు సాలిడ్ విజయం మాత్రం ఇప్పటివరకు దక్కలేదు. కానీ ఈమె సినిమాల్లో తన అందాలతో ప్రేక్షకులను భాగానే ఆకట్టుకుంటుంది.

# అల్లు అర్జున్ పేరు కాదు.. బ్రాండ్ అంటోన్న నిర్మాత



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది నేషన్‌గా మారిపోయాడు. ఆయన నటించిన 'పుష్ప-2' వచ్చేవారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాతో దర్శకుడు సుకుమార్, బన్నీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సునామీ క్రియేట్ చేస్తారా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌ను ప్రస్తుతం శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కేరళలో ఈ చిత్ర ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఇక కేరళలో పుష్ప క్రేజ్ చూసి అందరూ అవాక్కవుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత బన్నీ వాస్, అల్లు అర్జున్ సిగ్నేచర్ మార్క్‌ాూూ ని ఉంగురం రూపంలో తన చేతికి పెట్టుకున్న ఫోటోను సోషల్ మీడయియాలో పోస్ట్ చేశారు. అల్లు అర్జున్ అనేది పేరు కాదని ఓ బ్రాండ్ అనే అర్థం వచ్చేలా ఈ ఫోటోకు ఆయన క్యాప్షన్ ఇచ్చారు.

# ఓపెన్‌కానీ ఓపెన్‌స్కూల్ తరగతులు

## - చోద్యం చూస్తున్న అధికారులు - నష్టపోనున్న విద్యార్థులు - మాస్ కాపీయింగ్ కుఅవకాశం

**నిర్మల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వాలు మంచి ఉద్దేశంతో కడు పేదరికంతో విద్యా గంధానికి దూరంగా ఉంటున్న బాల బాలికల కోసం ఓపెన్ స్కూల్ విద్యా వ్యవస్థను ప్రవేశపెట్టింది. అసలుకే పాఠ శాలకు వెళ్లని, వెళ్లి మధ్యలో బడి మానివేసిన విద్యార్థులను మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకురావడానికి తీసుకువచ్చిన ఈ సిస్టం అధికారుల అలక్ష్యం, బోధకుల అలసత్వం కారణంగా లోపభూయిష్టంగ తయారవుతున్న విషయాన్ని కాదనలేని సత్యంగా చెప్పక తప్పదు .దీంతోమెయిన్ స్ట్రీమ్ కు నోచుకోకుండా ఇట్లాగే దూరంగా ఉండిపోయిన బాల బాలికలకు ఓపెన్ స్కూల్ విద్య అందని ద్రాక్ష లాగా తయారవుతోంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ తరగతులు ప్రతి నెల రెండవ శనివారం, ఆదివారాల్లో నిర్వహించాల్సి ఉండగా తూతూ మంత్రంగా పూర్తి అయిందని పిస్తున్నారని అంటున్నారు. అరకొర చదువుకున్నవారు అసలికే పాఠశాలకు వెళ్లని విద్యార్థులు ఇలాంటి తరగతుల నిర్వహణ వల్ల ఎలా జ్ఞానం పొందుతారో అర్థం కాని విషయం .ఇదిలా ఉండగా వచ్చే మార్చి ,ఏప్రిల్ మాసాల్లో ఈ విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది .తరగతులు లేకుండా పరీక్షలు ఎలా రాసేదని ఆ విద్యార్థులు సంధిగ్దానికి లోనవుతున్నారు . ఓపెన్ స్కూల్ వ్యవస్థ ద్వారా జ్ఞానాన్ని పొంది మంచి భవిష్యత్తును వెతుక్కోవాలనే వారికి ఈ ఓపన్ స్కూల్ సిస్టం ఏ మేరకు జ్ఞానాన్ని అందించి ముందుకు తీసుకు వెళ్తుందో ఎవరైనా ఇట్టే అంచనా వేయవచ్చు .ఒకసారి నిర్మల్ జిల్లాలోని ఓపెన్ స్కూల్ సిస్టం పరిశీలించినట్లయితే అక్టోబర్ మాసం నుండి ప్రారంభించాల్సిన తరగతులు డిసెంబర్ మాసం దగ్గర పడుతున్న ఇంతవరకు పదోతరగతికి గాని ఇంటర్మీడియట్కుగాని తరగతులు ప్రారంభం కాలేదని విద్యార్థులు చెబుతున్నారు. జిల్లాలోని 19 మండలాల్లో విరివిగా ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క కేంద్రంలో కూడా తరగతులు ప్రారంభించబడలేదనే ఆరోపణలు ఉన్నాయి .20 మంది విద్యార్థులు ఎక్కడైతే ఉంటారో ఆ కేంద్రంలో విధిగా తరగతుల నిర్వహణ జరగాల్సి ఉంది.కానీ కొన్ని మండలాల్లో 20 కంటే తక్కువ అడ్మిషన్లు ఉండడంతో పక్క సెంటర్లను కూడా మండల కేంద్రాల్లో ఉన్నటువంటి సెంటర్లలో మెర్జ్ చేసినట్లు తెలిసింది. అక్టోబర్లో 20 మంది విద్యార్థులతో ఉన్నటువంటి కేంద్రాలు బోధన మొదలు పెట్టాల్సి ఉండగా ఇంతవరకు తరగతులు ప్రారంభించబడ లేదంటే ఓపెన్ స్కూల్ సిస్టం జిల్లాలో ఎంత బాగా కొనసాగుతుందో తెలుసుకోవచ్చు. కాగా 20 కంటే తక్కువగా విద్యార్థులు ఉన్న కేంద్రాలు నవంబర్ ప్రారంభంలో మొదలు కావలసి ఉండగా అక్కడ కూడా బోధనా తరగతులు ఇప్పటివరకు ప్రారంభించబడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు పరీక్షల్లో బోధన జరుపని ట్యూటర్లంతా మాస్ కాపీయింగ్కు తెర లేపుతారనే ఆరోపణలు ఉండనే ఉన్నాయి. ఓపెన్ స్కూల్ తరగతుల్లో బోధన జరపాల్సిన బోధకులు బోధన జరపకుండా, ఎంతో కొంత పారితోషికం కూడా తీసుకోవడంతోపాటు వేసవి కాలంలో పరీక్షల విధులు నిర్వహిస్తే సంపాదిత సెలవు పొందవచ్చని పోటీపడి మరీ డ్యూటీలు మాత్రం వేయించుకుంటుంటారు. అంతేకాకుండా ఈ పరీక్షల క్రమంలో డబ్బులు కూడా చేతులు మారుతుంటాయని అనుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ స్పందించి ఈ సిస్టంను గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.









## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

# మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నివాళులర్పించిన నేతలు



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మహాత్మ జ్యోతి భాపూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం వర్ధంతిని మాత్రం నిర్వహించడం లేదని అఖిల భారతీయ మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. గురువారం మాలీ సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎస్సీ కార్యాలయ ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2008లో అప్పటి ప్రభుత్వం, సీఎం వైఎస్ఆర్ పూలే వర్ధంతిని అధికారికంగా నిర్వహించారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం జయంతిని మాత్రమే నిర్వహిస్తుందని సుకుమార్ పెట్కులే అన్నారు. సమాజంలో రుగ్మాతలను దూరం చేయడంతో పాటు మహిళల చదువుకు ఆయన చేసిన కృషిని గుర్తిస్తు జయంతితో పాటు వర్ధింతిని కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వారు చేసిన సేవలను గుర్తిస్తు పూలే దంపతులకు సమూచి స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాంబన్న, సతీష్, విజయ్, చంద్రశేఖర్, భాస్కర్, దేవిదాస్, స్వేరోస్ అధ్యక్షుడు పెంటపర్తి ఉశన్న పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ భవనంలో...**
బీసీ సంక్షేమ సంఘ భవనంలో పూలే వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిభాపూలే చిత్రపటానికి పూలామలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు మాట్లాడుతూ.. పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. అదే విధంగా సమసమాజ స్థాపనకు కృషి చేసిన పూలే కృషిని గుర్తించి వర్ధంతిని కూడా అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలల శ్రీనివాస్, అశోక్, ప్రశాంత్, శ్రీనివాస్, బండారి దేవన్న తదితరులున్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిభా పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.





విద్యరంగంతో పాటు బాల్య వివాహాలపై ఆయన సేవలను నేతలు కొనియాడారు. నాయకులు గుడిపెల్లి నగేష్, రఫీక్, శ్రీధర్, చరణ్ గౌడ్, శ్రావణ్ నాయక్, శ్రీలేఖ పాల్గొన్నారు.

**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలను గురువారం విశ్రాంతి ఉద్యోగ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కులరహిత సమాజం కొరకు మరియు స్త్రీల హక్కుల కొరకు పోరాడిన తీరును వివరించారు. ఆయన రాసిన రచనలను మరి ముఖ్యంగా గులాం గిరిని చదవాలనే కోరినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతో సహా నర్సింగరావు, నారాయణ రాజేంద్ర ప్రసాద్, కిషన్, సర్దార్, సలీం ఇస్తారు, నరసయ్య, పురుషోత్తం, బి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరం..**
సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాల్సి ఉన్నప్పటికి నిర్వహించకపోవడం బాధాకరమని రాష్ట్ర మాలీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లెండుగురే శ్యామ్రావు అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని కోసిని గ్రామంలో విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలీ కులస్థులకు ఎస్టీ హెూదా కల్పించాలని ఎంతో మంది ఉద్యమకారులు, పెద్దలు ప్రాణాలు అర్పించారని వారందరికి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, గ్రామ పటేల్, వూకె హన్మంకు, బాబురావు, మాలీ కులస్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించారు. పూలే పెరియర్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గుడిసెల శ్రీహరి మాట్లాడుతూ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల కు వ్యతిరేకంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలందరూ పోరాడాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సమాజం కోసం నిరంతరం పోరాడి సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి మహిళలకు పాఠశాలలు పెట్టించి మహిళకు విద్య నేర్పిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే. సనాతన ధర్మం గొప్పదని ఎంత ప్రచారం చేసిన శుద్ర అతిశూద్రులకు హక్కులు కల్పించలేదు వర్ణాశ్రమ ధర్మాన్ని పురాణాలను వేదాలను సవాల్ చేసినాడు మహాత్మా పూలే ఆయన ఆశయాలను ముందుకు తీసుకు పోవాలంటే ముందుగా ప్రజలందరూ గులాంగిరి పుస్తకాన్ని చదివి అర్థం చేసుకోవాలని కొందరు స్వార్థపరులు సృష్టించిన కుల వ్యవస్థను నిర్మూలించి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని మేమెంతో మాకంత రిజర్వేషన్లు కావాలని మన హక్కుల కోసం పోరాడాలని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కడానికి పూలే దంపతులు నిరంతర పోరాడడం జరిగిందని గుర్తు చేశారు.. ఇదే స్పూర్తితో అందరూ కలిసికట్టుగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కుంభాల రాజేశ్ బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య, గౌరవ సలహాదారులు రాము నాయక్, రంగ ప్రశాంత్ – ప్రధాన కార్యదర్శి పూలె పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక పట్టణ ఉపాధ్యక్షులు గొడిసెల చంద్ర మౌళి సభ్యులు దూబాసి రవి జంగవల్లి శీను జంగవల్లి రంజీత్ ఇడిగిరాల శ్రీను,మారుపాక బానేష్ భోగే సత్యంఎల్కాటురి పోషం, గుండెటి రాజలింగువాజల కుమార్జుట్టు రాజన్న సబ్బని రాజనర్సు,రేగుంట రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

**దండేపల్లి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో మంగళవారం రాజ్యాంగం దినోత్సవ కార్యక్రమన్ని అల్ ఇండియా అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా సంఘ జిల్లా కన్వినర్ కొల్లూరి రవికుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం విలువలు అందులో పొందుపార్చిన ప్రాథమిక హక్కులు, శాసనలు చట్టాలు డా "బి ఆర్



అంబెద్కర్ ప్రపంచంలో వున్నా అన్ని రాజ్యాంగలను చదివి భారత రాజ్యాంగన్ని రాయడం జరిగింది.కార్యక్రమంలో రాష్ట్ర అధ్య క్షులు రాంప్రసాద్. ఆరెపల్లి రమేష్ అంబేద్కర్ సంఘం మండల కార్యదర్శి దుట. సాయికుమార్, యూత్ అధ్యక్షు లు అట్కాపురం ప్రశాంత్, వినయ్ రాజ్, అంజి కళాశాల ప్రిన్సిపాల్ శోభా, కళాశాల సిబ్బంది భీమయ్య, నగేష్, దిలీప్, శ్రీనివాసశేఖర్, స్వామి, వెంకటేశ్వర్లు రావు వెంకటస్వామి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**ముథోల్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మహాత్మాజ్యోతిబాపులే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేయడమే కాకుండా సమాజానికి ఆదర్శంగా మారారని మహాత్మాజ్యోతిబాపులే కమీటీ సభ్యులు అన్నారు. గురువారం ముథోల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని మహాత్మా జ్యోతిబాపులే కూడలిలోని మహాత్మాజ్యోతిబాఫూలే విగ్రహానికి స్థానిక నాయకులు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాఫూలే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కృషి చేశారన్నారు. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సమాజ అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో అనాది నుంచి బాలికల విద్యపై వివక్షత వల్లే సమాజంలో ఆశించిన ఫలితాలు సాధ్యపడడం లేదన్నారు. అభివృద్ధి సాధిస్తున్న ప్రస్తుత సమాజంలో కూడా పదో తరగతి తర్వాత బలవంతంగా చదువుమానిపించి బాలికలకు వివాహాలు జరిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే జీవితం అందరికీ ఆదర్శమని స్త్రీ చదువుకుంటేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని చెప్పి ఆచరణలో చూపిన గొప్ప సంస్కర్త పూలే అన్నారు. మహాత్మాజ్యోతిబాపులే కమీటీ ప్రధాన కార్యదర్శి తాటే వార్ రమేష్, ఉపకార్యదర్శి దేవోజి భూమేష్, ఉపసర్పంచ్ మోహన్ యాదవ్,నాయకులు ధమ్మ పాల్, వందేమాతరం, శృంగారే సునీల్, లవణ్, సాయారెడ్డి,అమృత్, తదితరులు పాల్గొన్నారు.





## నాటి తెలంగాణ ఉద్యమాన్ని
# గుర్తు చేసేందుకే దీక్షా దివస్

**రామకృష్ణాపూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ దశ చరిత్రను, ఉద్యమాని గుర్తు చేసేందుకే దీక్ష దివస్ అని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన నిరహార దీక్షా రోజున నేడు నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, రామిడి కుమార్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్రమే లక్ష్యంగా నవంబర్ 29,2009 సంవత్సరం రోజున మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరహార దీక్షతో యావత్ తెలంగాణ ప్రజలు, పలు రాజకీయ పార్టీలు, కుల, ఉద్యోగాసంఘాలు, విద్యార్థులు, యువకులు ఏకమై ముక్త కంఠంతో జై తెలంగాణ అంటూ కేసీఆర్ వెంట నడిచిన రోజును మరొక్కసారి యాది చేసుకోవడం కోసం జిల్లా పార్టీ కార్యాలయంలో చేపట్టే దీక్షా దివస్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నడ్డి విరిచి స్వరాష్ట్రాన్ని సాధించి రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, నిరుపేదల కళ్ళలో ఆనందం చవిచూడాడానికి కేసీఆర్ తన ప్రాణాలను పణంగా పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి దీక్షా దివస్ కి జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో కౌన్సిలర్లు పోగుల మల్లయ్య,అనిల్ రావు జిలకర మహేష్,రేవల్లి ఓదెలు, కుమార్ పాల్గొన్నారు.

## సోనాల మండలలో సంబురాలు

**బోథ్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
నూతనంగా సోనాల మండలాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో సోనాల మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. సోనాల మండలంలోని అన్ని గ్రామాల ఉద్యోగ, నిరుద్యోగ, వ్యాపార, మరియు అన్ని కులసంఘాలు, యువజన సంఘాలు, రైతులు మరియు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు కలిసి హనుమాన్ మందిర్ నుండి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ తీశారు. కులమత రాజకీయాలకతీతంగా మండల సాధన సమితి ఆధ్వర్యంలో సంబరాల్లో మునిగిపోయారు. జాతీయ నాయకులందరికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీలకి అతీతంగా 80 రోజుల పాటు పోరాటం చేసి సోనాల మండలాన్ని సాధించుకున్నామని ఇకముందు కూడా భవిష్యత్తులో రాజకీయాలకతీతంగా నూతన మండలాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ





**పెంచికల్‌పేట్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోలోని ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలను ఎంపిడిఓ అల్బార్ట్, తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందించాలని విద్యార్థులతో కలిసి భోజనం చేసి పాఠశాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు పాఠశాలలో విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యార్థులకు పరిశుభ్రంమైన భోజనం, నాణ్యత విద్యను అందించాలని సంబంధిత సిబ్బందికి తెలియజేయడం జరిగిందన్నారు సోలార్ వాటర్ హీటర్, నూతన మరుగుదొడ్లు, భోజనశాలపై సిబ్బంది ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్‌కు వివరిస్తానని సంబంధిత పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ
# జెండా ఆవిష్కరణ

**కౌటాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా కౌటాల గ్రామంలోని స్వయంభూ శ్రీ కేతేశ్వర-కంకలమ్మ దేవి అమ్మవార్ల జాతరకు భారతీయ జనతా పార్టీ కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ జాతర సందర్భంగా ధ్వజస్తంభ జెండా ఆవిష్కరించి, 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**కాగజ్‌నగర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ మండలంలో మండల విద్యావనరుల కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,వేల వేతనం అమలు చేయాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్లకు సరపర చేసినట్లు సరపర చేయాలని, అవసరమైన గ్యాస్ను సబ్సిడీకి ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, కాటన్ బట్టల యూనిఫామ్ ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐఐ సౌకర్యం కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు, శ్యామలీ మేస్త్రి, సత్యమ్మా, భాగ్యలక్ష్మీ బైద్యా, గౌరు బాయి, జంజిరాల రేఖ, భాగ్య, ఎద్దు పోషక్కలు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ కార్యవర్గం

**మంచిర్యాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా నూతన తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వనజారెడ్డి, కార్యదర్శిగా సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా హనుమంతరెడ్డి, ప్రచార కార్యదర్శిగా రాజా సాహెబ్, సంయుక్త కార్యదర్శులుగా ఆర్.లచ్చన్న, మాధవి, అచ్చుత్, రామగిరి ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌లను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## అనాథ అక్కా చెల్లెళ్ళకు ఇంటి నిర్మాణ
# పనులకు భూమి పూజ



**కౌటాల, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని అక్కా చెల్లెళ్ళకు నివాసం ఉండడానికి ఇంటి నిర్మాణం పనులు ఎస్సారెస్ యూత్ సభ్యులు ప్రారంభించారు. కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లక్ష్మి, రామిళ్ళ శ్యామల తల్లిదండ్రులు మరణించడంతో ఎవరులేని అనాధలుగా మారారు. అనాధలైన వీరు నివసించడానికి నివాసగృహం లేని పరిస్థితి తెలుసుకున్న ఎస్ఆర్ఎస్ యూత్ సభ్యులు దాతల సహకారంతో అనాధలైన ఇద్దరు అక్కా చెల్లెళ్ళకు ఇంటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఎవరైనా దాతలు సహకరించాలన్నారు. ఆర్థిక సాయం ఫోన్ పే గూగుల్‌పే 9553010262 చేసిన స్క్రీన్ షాట్ పంపించాలని గుర్లె శ్రీనివాస్ ఎస్ఆర్ఎస్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కోరారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తా

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
త్వరలో జరగనున్న ఎమ్మెల్సి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ బలప రచిన ఎమ్మెల్సి అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువా రం హైదరాబాదులోని గాంధీ భవనంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులతో కలసి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

ఎస్సీ బాలురు హాస్టల్‌ను

# తనిఖీ చేసిన కలెక్టర్



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలురు హాస్టల్‌ను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్, కిచెన్, తాగునీటిని, టాయిలెట్, తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ నేలపై ఉంచకుండా స్టీల్ డబ్బాలలో భద్రపర్చాలని, వాటిపై తప్పనిసరిగా మూతలు భిగించాలనీ, ఆహారం కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రతి రోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాలు నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన పదార్థాలు వినియోగించకూడదని సూచించారు. భోజనం వండిన తరువాత కూడా విద్యార్థులకు వడ్డించడానికి ముందు రుచి చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, నూనె, ఇతర సరుకులు సరఫరా జరగకుండా చూడాలని తెలిపారు.



# పులి దాడిలో ఆవుదూడ మృతి

**వాంకిడి, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలైన సోనాపూర్. కోస్టారా శివారులోని అటవీప్రాంతంలో గురువారం వేకువజామున పులిదాడి చేసి ఆవు దూడను హతమార్చినట్లు స్థానిక గ్రామ ప్రజలు తెలిపారు. గత ఆదివారం దాబా అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడి చేసి ఐదు పశువులను గాయపరిచిన ఈ పులి గోయగాం అటవీ ప్రాంతంలో సంచరి స్తున్నట్లు గుర్తించి స్థానిక అటవీశాఖ అధికారులు మహారాష్ట్ర అటవీ శాఖ అధికారులతో కలిసి పులిని ట్రాకింగ్ చేస్తున్నారు. ఈక్రమంలో గురువారం మహారాష్ట్రలోని కోస్టారాకు చెందిన ఓ రైతు ఆవుదూడపై దాడిచేసి హతమార్చింది. దీంతో పరిసర గ్రామాల ప్రజలు, రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేందుకు జంకుతున్నారు.

# ఇథనాల్ పరిశ్రమ అనుమతి పాపం బీఆర్ఎస్‌దే

## దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం..

## కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్



**ఆదిలాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహించకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాలన్నారు.

### మంత్రి సీతక్కను కలిసిన దిలావర్పూర్ రైతులు..

దిలావర్పూర్ మండలానికి చెందిన రైతులు గురువారం మంత్రి సీతక్కకు కలిసి వినతి పత్రం అందజేశారు. దిలావర్పూర్ గుండంపల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండాసమస్యను పరిష్కరించాలన్నారు. సానుకూలంగా స్పందించి కాగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల వైపే ఉంటుందన్నారు.

## త్వరలో రైతులకు శుభవార్త

# చెప్పనున్న రాష్ట్ర ప్రభుత్వం

### జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్



**జైనూర్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుందని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు. గురువారం జైనూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.2లక్షల రుణమాఫీ వివిధ కారణాల వల్ల కానీ వారికి నవంబర్ 30 వరకు మాఫీ అవుతుందని తెలిపారు. రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్న రైతులకు సంక్రాంతి కానుకగా పెట్టుబడి ప్రభుత్వం సాయాన్ని అందించనుంది. రైతుబంధు పేరుతో బీఆర్ఎస్ హయాంలో ఎకరానికి రూ. 5 వేలు ఇవ్వగా రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ సర్కారు జనవరిలో రెండో పంటకు ఎకరానికి రూ. 7,500 చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించింది. అని పేర్కొన్నారు. డిసెంబర్ రెండో వారంలో నిర్వహించే శాసన సభ సమావేశాల్లో విధివిధానాలు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా పాలమూరులో రైతు సదస్సు నిర్వహిస్తున్నారు. ఈనెల 30న నిర్వహించే ఈ సదస్సు సందర్భంగా 4లక్షల మంది రైతులకు రుణమాఫీ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలకవర్గ సభ్యులు పంద్ర షేకు, మన్నాడీ లింగు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పేందుర్ ప్రకాష్, కుమ్రా భుజంగరావు, మాజీ డైరెక్టర్ కనక గంగారాం, మాజీ ఎంపిటిసి రమేష్ తదితరులున్నారు.



## విద్యార్థులు భావి..

# శాస్త్రవేత్తలుగా ఎదగాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

### అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

**ఆసిఫాబాద్, నవంబర్ 28 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు భావిశాస్త్ర వేత్తలుగా ఎదగాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాకేంద్రం లోని సెయింట్‌మేరీ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనాక్, 52వ బాలల వైజ్ఞానికి ప్రదర్శన పండుగ అట్టహాసంగా ప్రారంభమైంది. కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, డీఈవో యాదయ్యతో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సైన్స్, గణితం ఇష్టపడి చదివిన వారు తమ సృజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలుగుతారన్నారు. నేనుకూడా సైన్స్, గణితంలో వందకు వందమార్కులు తెచ్చుకున్న విద్యార్థి నేనని తెలిపారు. యూపీఎస్సీ ఇంటర్వ్యూలో సైన్స్, గణితం విద్యార్థిగా సమస్యలకు సత్వర పరిష్కారం చూపుతానని సమాధానమిచ్చి ఐఏఎస్‌గా ఎంపికయ్యానని అన్నారు. సమస్యకు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్, గణితం ఎంతగానే దోహద పడుతుందని అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో మన జిల్లాఖ్యాతిని పెంచాలని సూచించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులన్నారు. అనంతరం వారు విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఢిల్లీ సీనియర్ అసోసియేట్ శుభదీప్ బెనర్జీ, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ త్రిష్ణ, ఎంఈవో ప్రభాకర్, డీఈవో కార్యాలయ ఎఫ్ఏవో దేవాజీ, ఏసీజీ ఉదయబాబు, ఎంఈవో సుభాష్, ఏసీఎంవో ఉద్ధవ్, సైన్స్ అధికారి మధుకర్, వెంకటేశ్వర్లు, యూఎన్ చారి, ఊశన్న పాల్గొన్నారు.

